# నూనెపల్లి బ్రిడ్జి పై వృద్ధురాలు: వెంటనే స్పందించిన కమిషనర్



--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 30-శనివారం ఉదయం నూనెపల్లి బ్రిడ్జి రోడ్డుపై వృద్ధురాలు ఉండటం గమనించిన మున్సిపల్ కమిషనర్ బి శేషన్న వెంటనే స్పందించారు. నైట్ షెల్టర్ సిబ్బందిని అక్కడికి పిలిపించి తగు సూచనలు చేసి ఆమెను భద్రంగా నైట్ షెల్టర్‌కు తరలించాలని ఆదేశించారు . కమిషనర్ బి శేషన్న సమయోచిత చర్యను స్థానికులు అభినందించారు.

# జిల్లాలో బార్ లైసెన్సుల లాటరీ

## జేసీ విష్ణు చరణ్ చేతుల మీదుగా కేటాయింపు




--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 30-ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బార్ అండ్ రెస్టారెంట్ పాలసీ 2025?28లో భాగంగా నంద్యాల జిల్లాలో బార్ లైసెన్సుల కేటాయింపునకు ఈ రోజు ఉదయం 8 గంటలకు కలెక్టర్ కార్యాలయంలోని హాల్‌లో లాటరీ నిర్వహించారు.ఈ లాటరీ కార్యక్రమాన్ని నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ నిర్వహించగా, ఉమ్మడి కర్నూలు జిల్లా ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ ఆర్. హనుమంతరావు పర్యవేక్షణలో, నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి యస్. రవికుమార్ ఆధ్వర్యంలో జరిగింది.జిల్లాలో మొత్తం 21 బార్లకు (19 జనరల్, 2 గీతకులాలకు) నోటిఫికేషన్ ఇచ్చారు. ఒక్కో బార్‌కు ఒకటి కంటే ఎక్కువ దరఖాస్తులు వచ్చిన వాటికే లాటరీ ద్వారా ఎంపిక జరగగా, మొత్తం 17 జనరల్ కేటగిరీ బార్లు, ఒక గీతకులాల బార్‌కు లాటరీ ద్వారా లైసెన్సుదారులు ఎంపికయ్యారు. నందికొట్కూరు మున్సిపాలిటీలో రెండు, డోన్ మున్సిపాలిటీలో దరఖాస్తులు రాకపోవడం, డోన్ గీతకులాల బార్‌కు ఒకే దరఖాస్తు రావడంతో వీటికి లాటరీ జరగలేదు.లాటరీలో ఎంపికైన వారు ఈ రోజే లైసెన్సు ఫీజులో ఆరవ వంతు చెల్లించాలి. చెల్లించని పరిస్థితిలో రిజర్వు-1, రిజర్వు-2గా ఎంపికైన వారికి అవకాశమిస్తామని అధికారులు స్పష్టం చేశారు.దరఖాస్తులు మాత్రమే చేసిన (నందికొట్కూరు, డోన్ గీతకులాల) అభ్యర్థులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం చెల్లించిన రూ.5 లక్షల ఫీజు తిరిగి ఇవ్వబడుతుందని, అవసరమైతే తిరిగి నోటిఫికేషన్ ఇవ్వవచ్చని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ ఆర్. హనుమంతరావు తెలిపారు.

# వీధి శునకాల తరలింపు

## శస్త్రచికిత్సతో నియంత్రణకు చర్యలు




విభారె న్యూస్, నంద్యాల మా ప్రతినిధి , ఆగస్టు 30:--పట్టణంలో వీధి శునకాల సమస్యను తగ్గించేందుకు మున్సిపల్ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. కుక్కల సంఖ్య పెరిగి పౌరులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో, వాటిపై 'యాంటీ బర్త్ కంట్రోల్' శస్త్రచికిత్సలు నిర్వహించాలని నిర్ణయించారు.శనివారం నంద్యాల పట్టణంలోని పలు కాలనీలలో తిరుగుతున్న వీధి కుక్కలను మున్సిపల్ సిబ్బంది పట్టుకున్నారు. అనంతరం వాటిని పీవీ నగర్ సమీపంలోని డంప్‌యార్డు వద్ద ఏర్పాటు చేసిన కుక్కల కూని ఆపరేషన్ కేంద్రానికి తరలించారు. అక్కడ ప్రత్యేక వైద్య బృందం ద్వారా శస్త్రచికిత్సలు జరగనున్నాయి.ఈ చర్యల ద్వారా కుక్కల సంతానోత్పత్తి జరగకుండా నిరోధించడం, భవిష్యత్తులో పట్టణంలో వీధి కుక్కల సంఖ్య అధికం కాకుండా చూడడమే ముఖ్య లక్ష్యమని శానిటేషన్ సూపర్వైజర్ మురళీధర్, ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ తెలిపారు. ప్రజల భద్రత, పట్టణ పరిశుభ్రత దృష్ట్యా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు.

# గణనాథుడి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా







విభారే. కర్నూలుప్రతినిధి. ఆగష్టు 30గణనాథుడి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.శనివారం కర్నూలు సమాచార శాఖ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయ గణపతిని జిల్లా కలెక్టర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గణనాథుని ఆశీర్వాదంతో ప్రజలందరూ ఆరోగ్యంగా,ఆనందంగా, సుఖశాంతులతో ఉండాలని కోరారు.అదే విధంగా జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా ముందుకు సాగాలని కలెక్టర్ ఆకాంక్షించారు.అనంతరం పాత్రికేయ ఉత్సవ గణపతి సమితి సభ్యులు కలెక్టర్ గారికి సన్మానం చేశారు. జిల్లా కలెక్టర్ తో పాటు సమాచార పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకులు కె.జయమ్మ, దేవకాంత్, వడ్డేమోహన్ పాత్రికేయ ఉత్సవ సమితి నాయకులు మంజునాథ్ యాదవ్, రామకృష్ణ,వెంకట సుబ్బయ్య,శ్రీనివాసులు, శ్రీనాథ్ రెడ్డి,అవినాష్ శెట్టి, హరి కృష్ణ, మల్లికార్జున, గంగాధర్,ఇస్మాయిల్, ఆసిఫ్,రాఘవేంద్ర, మధు,పరమేష్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పక్కనబెట్టి పార్టీ కార్యాలయాలపై ఘర్షణ

## అర్ధాంతరంగా ముగిసిన కౌన్సిల్ సమావేశం-టిడిపి-వైసీపీ కౌన్సిలర్ల మధ్య తీవ్ర వాగ్వివాదం






--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 30-ప్రజా సమస్యలపై చర్చ జరగాల్సిన నంద్యాల మున్సిపల్ కౌన్సిల్ సమావేశం, పార్టీ కార్యాలయాల అంశంపై అధికార?విపక్ష కౌన్సిలర్లు తలపడటంతో అర్ధాంతరంగా ముగిసింది.నంద్యాల మున్సిపల్ సాధారణ సమావేశం శనివారం ఉద్రిక్తంగా సాగింది. మూలసాగరం గ్రామ సర్వే నంబర్లు 415/12, 415/13లో టిడిపి పార్టీ కార్యాలయం కోసం 1 ఎకరా 57 సెంట్ల భూమి కేటాయింపు తీర్మానం చదివి వినిపించగానే వైసీపీ కౌన్సిలర్లు తీవ్రంగా అభ్యంతరం తెలిపారు. దీనికి ప్రతిగా టిడిపి కౌన్సిలర్లు పోడియం ముందు చేరి నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు.ఇరుపక్షాల మధ్య ఘర్షణాత్మక వాదోపవాదాలు జరిగి సభ వాతావరణం గందరగోళానికి గురైంది. దీంతో చైర్‌పర్సన్ మాబున్నిసా బెల్ కొట్టి సమావేశాన్ని అర్ధాంతరంగా ముగించారు.ప్లానింగ్ అప్రూవల్ లేకపోవడంతో వైసీపీ కార్యాలయ పనులు ఆపివేశామని కమిషనర్ బండి శేషన్న స్పష్టం చేశారు. ఈ సమావేశంలో 13 అంశాల అజెండా ఉండగా 12 అంశాలకు ఏకగ్రీవ ఆమోదం లభించింది.ఈ సమావేశంలో కౌన్సిలర్లు. కోఆప్షన్ సభ్యులు. కమిషనర్ బండి శేషన్న తో పాటు ఎమ్ఐ గురప్పయాదవ్, డీఈలు, టౌన్ ప్లానింగ్ అధికారి నరసింహమూర్తి, రెజ్వాన, ఆర్వో వెంకటరెడ్డి, శానిటేషన్ సూపర్వైజర్ మురళీధర్. లక్ష్మినారాయణ , ఏఈలు తదితరులు ఉన్నారు .

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలపై ఆకస్మిక తనిఖీలు



--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 30-జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఆర్.వెంకటరమణ పెద్ద ఎమ్మనూర్, దొర్నిపాడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపి విభాగం, రికార్డులు, రోగులకు అందుతున్న సేవలు, మందుల పంపిణీ, వైద్య సిబ్బంది వ్యవహారం తదితరాలను పరిశీలించారు.జాతీయ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కార్యక్రమాల ఐఈసీ మెటీరియల్ ప్రజలకు అందుబాటులో ఉంచాలని, కాన్పు వార్డులో సాధ్యమైనంత వరకు నార్మల్ కాన్పులు జరగేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మాతాశిశు సంరక్షణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రాయితీలు తల్లులకు, శిశువులకు సమయానికి అందించాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. మందుల గది, ల్యాబ్, టీకా గది, ఎన్ సీడి సర్వే పనితీరును పరిశీలించి లోపాలు ఉంటే చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు తప్పనిసరిగా నిర్వహించాలని, లేనిపక్షంలో వైద్యులు, సిబ్బందిపై చర్యలు తప్పవని ఆదేశాలు జారీచేశారు.

# మాతృభూమి కోసం ప్రతిభా నృత్యం

## -- సెప్టెంబర్ 1 నుండి 14 వరకు సాంస్కృతిక పోటీలు



---విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 30-నంద్యాల కళారాధన సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో, ఐఎంఏ, లయన్స్ క్లబ్ సంయుక్త నిర్వహణలో, రాష్ట్ర సాంస్కృతిక కమిషన్ సహకారంతో "మాతృభూమికి కళార్చన" సాంస్కృతిక పోటీలు సెప్టెంబర్ 1 నుండి 14 వరకు జరుగనున్నాయి.గత 24 ఏళ్లుగా జరుగుతున్న ఈ పోటీల్లో 75 విభాగాలు ఉండగా, చిత్రలేఖనం, కవితా రచన, వ్యాసరచన, వక్తృత్వం, గానం, నృత్యం, సంగీతం, నాటికలు, వేషధారణ, క్విజ్ తదితర విభాగాల్లో విద్యార్థులు పాల్గొంటారు. సెప్టెంబర్ 14 సాయంత్రం ఎన్టీఆర్ పురపాలక టౌన్ హాల్లో ముగింపు ఉత్సవంలో విజేతలకు బహుమతులు ప్రదానం చేయనున్నారు. వివరాలకు ఫోన్ నంబర్లు: 81429 62974, 6300715927, 7989627760.ఈ సందర్భంగా కళారాధన అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు, కార్యదర్శి డాక్టర్ రవి కృష్ణ, నిర్వాహక కార్యదర్శులు రవి ప్రకాష్, శ్రీకాంత్, రంగనాథ్, అన్నెం శ్రీనివాసరెడ్డి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనాలని కోరారు.

# సమాచార శాఖలో ఆంజనేయులు సేవలు మరువలేనివి



--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 30-సమాచార శాఖలో 32 సంవత్సరాలు ఫోటోగ్రాఫర్‌గా పనిచేసిన కె.ఆంజనేయులు సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ అన్నారు.శనివారం కలెక్టరేట్‌లో జరిగిన పదవీ విరమణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ, డిఐపిఆర్ఓ తదితరులు పాల్గొన్నారు. ఆంజనేయులు బాధ్యతాయుతంగా, నిబద్ధతతో విధులు నిర్వర్తించి, జిల్లాకు వచ్చే ప్రముఖుల పర్యటనలకు, ప్రభుత్వ కార్యక్రమాలకు సమయస్ఫూర్తితో ఫోటో కవరేజ్ చేసిన తీరు ప్రశంసనీయమని వారు పేర్కొన్నారు.డిఐపిఆర్ఓ సిహెచ్.పురుషోత్తం మాట్లాడుతూ... ఆంజనేయులు ఉమ్మడి కర్నూలు జిల్లాలో ప్రముఖుల పర్యటనల్లో చాకచక్యంగా ఫోటోలు తీసి శాఖకు మంచి గుర్తింపు తెచ్చారని అన్నారు.తరువాత కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆంజనేయులు దంపతులకు పట్టు వస్త్రాలు, నంది విగ్రహాన్ని అందజేసి ఘనంగా సన్మానించారు. శాఖ సిబ్బంది కూడా ఆత్మీయంగా సత్కరించారు.కార్యక్రమంలో డిఆర్ఓ రాము నాయక్, కలెక్టరేట్ అధికారులు, రెవెన్యూ, సమాచార శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పదవి విరమణ చేసిన ప్రధానోపాధ్యాయున్ని సన్మానించిన విద్యార్థి యువజన సంఘం నాయకులు..




విభారే న్యూస్ మంత్రాలయం ఆగష్టు 30..మంత్రాలయంలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న నాగేల్లి హంపయ్యసార్ పదవీ విరమణ ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థి యువజన సంఘం నాయకులు నరసన్న యాదవ్ వెంకటేష్ సోమేశ్ లో పాల్గొని ఘనంగా సన్మానించడం జరిగింది.

# మిల్లీ కౌన్సిల్ సభలో మౌలానా అబ్దుల్ మజీద్ కు ఘన సన్మానం

--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 30-:ఆల్ ఇండియా మిల్లీ కౌన్సిల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమితులైన మౌలానా అబ్దుల్ మజీద్ గారికి ఘన సన్మాన సభ నిర్వహించారు. నంద్యాల మిల్లీ కౌన్సిల్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు జి.ఎం. గౌస్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో మౌలానా అబ్దుల్ మజీద్ గారికి నాయకులు శాలువా కప్పి సన్మానం చేశారు.ఈ సందర్భంగా మౌలానా అబ్దుల్ మజీద్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రానికి, దేశానికి కాంగ్రెస్ పార్టీ అవసరం ఎంతైనా ఉందని, ` మాత్రమేనని అన్నారు. ప్రధాని మోడీ ఓటు చోరీతో గెలిచారని, రాహుల్ గాంధీ దీన్ని జాతీయ చర్చగా నిలిపారని తెలిపారు. రాష్ట్రానికి కాంగ్రెస్ పా ర్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు.జి.ఎం. గౌస్, ఉస్మాన్ బాషా, వసీం, పఠాన్ షఫీ ఉల్లా ఖాన్ తదితరులు పాలొၢని, మజీద్ సామాజిక సేవలను కొనియాడారు.



# 02.09.2025 మంగళవారం సూర్య దేవాలయంలో గణపతి హోమం..

విభారే న్యూస్ కర్నూలు జిల్లా ప్రతినిధి ఆగష్టు 30..శ్రీ సూర్యనారాయణ స్వామి దేవస్థానంలో వినాయక నవరాత్రులలో02-09-25..మంగళవారం గణపతి హోమము నిర్వహించబడును. 03-09-25. .....బుధవారం, ఏకాదశి రోజు వరసిద్ధి వినాయక స్వామి వారి కల్యాణం జరుగును. కల్యాణం కొరకు రుసుము 2500/-హోమం ప్రధానంగా :-2500/-హోమ సంకల్పం:-116/-సంప్రదించవలసిన ఫోన్ నెం:-ప్రద్యుమ్న కుమార్ శర్మ గుండంపాటి 9440616198.దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబర్..8896123777ఆఫీసు ల్యాండ్ ఫోను నెంబరు..08518-234388.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**